


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 09 మే 2025

పేజీలు - 09

## పరిస్థితులేవైనా..

# సమర్థవంతంగా ఎదుర్కొంటాం



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### కడప రైల్వేస్టేషన్ లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్

ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. అత్యంత జన సంచారం ఉండే కడప రైల్వేస్టేషన్‌లో గురువారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రజలు ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు చేయడం చాలా ఉత్కంఠభరితమైన అనుభూతిని ఇక్కడి ప్రయాణీకులు ఎదుర్కొన్నారన్నారు. సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ లో భాగంగా జిల్లాలోని పలు ఉత్పాదక కేంద్రాలైన ఎన్టీపీసీ, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్, యూసీఐఎల్ లతో పాటు రైల్వేస్టేషన్ల, విమానాశ్రయం, బస్ స్టాండు లాంటి జనసంచార ప్రదేశాల్లో మాక్ డ్రిల్ ద్వారా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై.. సాధారణ సివిల్ మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే కొన్నించోట్ల ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నిజమైన ఘట్టంలో ఏ విధంగా అధికారిక బృందాలు, వైద్య బృందాలు వ్యవహరిస్తాయో తెలుపుతూ ప్రదర్శనలు ఇస్తున్నామని చెప్పారు. అగ్నిమాపక వాహనాలను, అంబులెన్స్ లను, ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీములు, ఎమెర్జెన్సీ సహాయక వాహనాలు, తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, రక్షణ చర్యల్లో వినియోగించే అన్ని రకాల పరికరాలను ప్రదర్శనలో ఉంచామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని తెలియజేసారు. ...మిగతా 2పేజీలో



## ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి తీరనున్న శాశ్వత

# నీటి సమస్య

**ఎమ్మెల్యే ఆది చొరవతో రూ.117 కోట్ల వ్యయంతో ఎర్రగుంట్లకు గండికోట నీరు**

**ప్రపంచ బ్యాంకు నుంచి నిధుల మంజూరుకు ఎమ్మెల్యే ఆది ప్రత్యేక చొరవ..**

**త్వరలో గండికోట నీటి పైపులైనుకు టెండర్లు పిలుస్తామంటున్న మున్సిపల్ కమిషనర్**




ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్య తీరనుంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రపంచ బ్యాంకు నుంచి సుమారు రూ. 117 కోట్ల రూపాయలను నిధులు మంజూరు చేయించి గండికోట నుంచి ఎర్రగుంట్లకు ప్రత్యేక పైపులైను ఏర్పాటుకు కృషి చేశారు. ప్రజా ఆరోగ్య శాఖ రూ. 117 కోట్ల కు నివేదికలను కూడా రూపొందించింది. ప్రపంచ బ్యాంక్ ఈ మొత్తాన్ని ...మిగతా 2పేజీలో

## అభివృద్ధి చేసి చూపిస్తా

# ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

**రూ.20 లక్షల తో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కమలాపురం ఎమ్మెల్యే**



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్

గత ప్రభుత్వ హాయంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి చేసి చూపిస్తానని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం కడప కార్పొరేషన్ పరిదిలోని ఇందిరానగర్ లో గురువారం రూ.20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లు కు ఎమ్మెల్యే శంకస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇందిరా నగర్ అభివృద్ధి గాలికి వదిలేసిందన్నారు. ఇక్కడ అందరూ కొత్తవారు. తమకు ఓట్లు రావనే భావనతో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. ఆపార్టీ నేతలకు అనుకూలంగా ఉన్న వారికే పనులు ...మిగతా 2పేజీలో

## కంటైనర్ కింద పడి

# ముగ్గురు మృతి

**నుజ్జునుజ్జు అయిన మృతదేహాలు**



వేంపల్లె, మేజర్ న్యూస్: పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. దీంతో వేంపల్లెలోని మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివ రాల్లోకి వెళ్తే వేంపల్లె శ్రీరాంనగర్ గుట్టకు చెందిన బాలయ్య (50), రాజీవ్ నగర్ కాలనీకి చెం దిన సిద్ద మల్లికార్జున (46), అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన మల్లికార్జున(30) అనే ముగ్గురు వ్యక్తులు మోటర్ బైకులో పని నిమిత్తం నందిమండలంకు బయలు దేరారు. పార్శిల్ కు సంబంధించిన కంటైనర్ కూడ కడప వైపున వెళ్లుతుండగా అ కంటైనర్ వెనుక మోటర్ బైకులో వెళ్లుతున్న ముగ్గురు ప్రమాదవశాత్తు పెండ్లిమర్రి మండలం కొత్తూరు గ్రామం వద్దకు రాగానే పార్శిల్ కంటైనర్ వెనుక టైర్లు కింద పడ్డారు. దీంతో మోటర్ బైకులో ఉన్న వారు రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం అయ్యి రాజీవ్ నగర్ కాలనీకి చెందిన సిద్ద మల్లికార్జున మృతి చెందగా మదనపల్లెకు చెందిన మట్లి మల్లికార్జున అనే మరో వ్యక్తి ...మిగతా 2పేజీలో

# అభివృద్ధి చేసి చూపిస్తా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చేశారని ఆరోపించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఎక్కడా పక్షపాతానికి పోకుండా ఒక ప్రణాళిక రూపొందించి ఇందిరా నగర్ ను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందిరానగర్ లో మరో అయిదు చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజి, మంచి నీటి పైపు లైన్ పనులు త్వరలో మొదలు పెడతామని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నేరుగా ఇందిరా నగర్ లో తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపాలని సూచించారు. అవసరం అయితే జిల్లా స్థాయి అధికారులతోనూ చర్చిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# కంటైనర్ కింద పడి ముగ్గురు వ్యక్తులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

తలపై కంటైనర్ ఎక్కడంతో మెదడు బయటికి వచ్చి మృతి చెందాడు. శ్రీరాంనగర్ కు చెందిన బాలయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మదనపల్లెకు చెందిన మల్లికార్జున, శ్రీరాంనగర్ కు చెందిన బాలయ్యలు ఇరువురు బంధువులు కావడంతో మదనపల్లెకు చెందిన మల్లికార్జున వేంపల్లెలోని బాలయ్య ఇంటికి రావడం జరిగింది. అలాగే రాజీవ్ నగరక కు చెందిన సిద్ద మల్లికార్జున కూడా వీరికి స్నేహితుడు కావడంతో ముగ్గురు కలిసి మోటర్ బైకులో పని నిమిత్తం ఇంటి నుండి పెండ్లిమర్రి మండలంలోని నందిమండలంకు బయలుదేరి వెల్లినట్లు తెలిపారు. రాజీవ్ కాలనీలోని సిద్ద మల్లికార్జున కు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు. బాలయ్య, మట్లి మల్లికార్జున ఇరువురు మగ్గం పని చేసుకొని జీవిస్తున్నారు. సిద్ధ మల్లికార్జున కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు వ్యక్తులు ఒకేసారి మృత్యువాత పడడంతో మూడు కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆ అధికారి టైమింగే సపరేటు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రూటే సపరేటు లాగా ఉందని కార్యాలయానికి వచ్చిన ప్రజలు గుసగుసలాడుతున్నారు. సూర్య పత్రిక ప్రతినిధి ఉదయం 10.44 నిమిషాలకు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయానికి వెళితే అక్కడ పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కుర్చీ ఖాళీగా దర్శనం ఇచ్చింది.దీని పై పై అధికారి సీడీపీఓ కి ఫిర్యాదు చేద్దామని వెళితే ఆమె కుర్చీ కూడా ఖాళీగా దర్శనం ఇచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు సమయానికి ఆఫీసుకు రావాలి కానీ ఇలా అధికారులే సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా రోజు తనకు నచ్చిన టైమ్ కు వచ్చి పోతుంటే ఎలా అని కార్యాలయానికి వచ్చే ప్రజలు వాపోతున్నారు. సీనియర్ అసిస్టెంట్ అయిన అధికారి ఇలా ఒక రోజు కాదని రోజు ఇదే తంతు మమ్మల్ని అడిగే వారు లేరు అనే ధైర్యమే కారణం.అలాగే ఏ ప్రభుత్వ ఉద్యోగి పని చేసే చోట అక్కడే నివాసం ఉండాలనే ప్రభుత్వ నిభందన ఉన్న అవేవీ మాకు వర్తించవు అన్నట్లు ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ రోజు ప్రొద్దుటూరు నుండి వచ్చి పోతున్నాడు.జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంతోనే ఇలా ఇష్టానుసారంగా విధులకు ఆలస్యంగా వచ్చి పోతున్నాడు.ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇలా ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా ఉద్యోగాలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పరిస్థితులేవైనా.. సమర్థవంతంగా ఎదుర్కొంటాం

(మొదటి పేజీ తరువాయి)





ఇలాంటి మాక్ డ్రిల్ ఎంతో కీలకం... కాగా.. రైల్వే స్టేషన్ భవనాలపై ఉగ్రమూకల బాంబులతో దాడులు చేస్తే.. అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేయడం, వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్క్ లు ధరించి చేరుకున్న ఎస్.డి.ఆర్. ఎఫ్. సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడడం, నిచ్చెన, రోప్ సాయంతో కొందరిని, మెట్ల మార్గం ద్వారా మరి ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందించిన తీరు.. ప్రజల్లో మంచి అవగాహనను పెంపొందించిందన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్ ద్వారా విఘత్కర పరిస్థితుల్లో సంభవించే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై ప్రజలకు చక్కటి సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్‌కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్ ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ఎస్.డి.ఆర్.ఎఫ్. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. మరో వైపు ఇది నిజమైన సంఘటన కాదు అని తేలియజేస్తూ పజలను భయాందోళనకు గురికాకుండా.. సందేశాత్మక రూపకంలా సాగిన ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక పౌరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు.

**అన్ని శాఖలు భాగస్వామ్యం..**

ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్., పోలీసు, కేఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్యశాఖ, పలువురు వాలంటీర్లు భాగస్వామ్యమవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలను జేసీ అదితిసింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఎస్పీ.వెంకటేశ్వర్లు, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు దగ్గరుండి పర్యవేక్షించగా.. పలువురు పోలీసు, ఆర్పీఎఫ్, మెడికల్, జిల్లా అధికారులు, రెవెన్యూ, కెఎంసి, ఆ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి తీరనున్న శాశ్వత నీటి సమస్య

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేయనుంది. 2019 లో అప్పటి మంత్రిగా ఉన్న ఆదినారాయణ రెడ్డి ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిసిందే. కాలక్రమేణా ప్రభుత్వాలు మారడంతో ఈ పనులు మధ్యలోనే నిలిచిపోయినవి. తర్వాత కూటమి ప్రభుత్వం అధికారం రాగానే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గండికోట నీటి పథకానికి ప్రత్యేక శ్రద్ధ చూపారు.

**ఎర్రగుంట్ల మున్సిపాలిటీ వస్తున్న తాగునీటి స్కీం....**

ప్రస్తుతం ఎర్రగుంట్ల మున్సిపాలిటీకి పెన్నానది నుంచి ఎర్రగుంట్లకు తాగునీటి పైపులైన్ ఉంది. అలాగే కమలాపురం మండలంలోని ఆదినిమ్మాయిపల్లె నుంచి ప్రత్యేక పైపులైన్ ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది . దీంతో నీటి అవసరం కూడా అధికంగా ఉంది. ఈ రెండో పైపు లైన్లు ద్వారా వస్తున్న నీరు ప్రజలకు 24 గంటలు నీటి సరఫరా జరగలేదు. అందుకే గండికోట నుంచి ప్రత్యేక పైపులైను ద్వారా నీటి సరఫరా అందిస్తే ఎర్రగుంట్ల మున్సిపా లిటీకి 24 గంటలు నీటి సరఫరా అవుతుందని ఆలోచనతో ఎమ్మెల్యే ఆదినా రాయణ రెడ్డి రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించి ఈ పథకానికి మరల జీవం పోశారు. ఇందుకు సంబంధించి పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఎర్రగుంట్లలో పర్యటించి ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు .

**గండికోట పైపులైన్ ద్వారా పలు ప్రాంతాల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులు...**

గండికోట రిజర్వాయర్ నుంచి ఎర్రగుంట్లకు నిర్మాణ తలచిన ప్రత్యేక పైపులైన్ ద్వారా ఎర్రగుంట్లకు శాశ్వత పరిష్కారం జరగనుంది ఇందు గాను కొన్ని ప్రాంతాలలో ఓహెచ్ఆర్ నీటి ట్యాంకులను నిర్మించనున్నారు. అందులో 6,7,10 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించునున్నారు. ప్రకాష్ నగర్ కాలనీ, కొట్టం బడి జడ్పీ బాయ్స్ హై స్కూల్ క్రీడా మైదానం, ప్రాంతాలలో పాటు ఓహెచ్ఆర్ నీటీ ట్యాంకులను నిర్మించనున్నారు. ఇందుకుగాను ఇప్పటికే ఎర్రగుంట్లకు ప్రత్యేక పైపులు కూడా వచ్చి ఉన్నాయి. గండికోట నుంచి ఎర్రగుంట్లకు సుమారు 50 కిలోమీటర్లు వరకు పైపులైను ఏర్పాటు చేయనున్నారు. దీనితో పాటు ఎర్రగుంట్ల పట్టణంలో సుమారు 30 కిలోమీటర్ల వరకు ప్రత్యేక తాగునీటి పైపులైన్ వేదల్సినారు. ఈ పైపులు అన్నింటిని



మున్సిపల్ కార్యాలయం సమీపంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో నిల్వ ఉంచారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ఎర్రగుంట్లకు 24 గంటల పాటు శాశ్వతంగా నీరు సరఫరా అవుతున్నాయి. దీనివల్ల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య వచ్చే పరిస్థితి లేదు.

**త్వరలో టెండర్లను పిలుస్తాం- మున్సిపల్ కమిషనర్**



ఎర్రగుంట్లకు గండికోట రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైపులైన్ కోసం రూ.117 కోట్ల రూపాయలు నిధులు మంజూరైనవి. అతి త్వరలో ఈ పనుల నిర్మాణం కొరకు టెండర్లను కూడా పిలుస్తామని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పూర్తియితే ఎర్రగుంట్ల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాదన్నారు. ఇందుకోసం ప్రత్యేక పైప్‌లైన్‌తో పాటు పట్టణంలో పలు ప్రాంతాలలో ఓహెచ్ఆర్ నీటి ట్యాంకులను కూడా నిర్మిస్తున్నామన్నారు.

# అత్యవసర మందులతో సిద్ధంగా ఉండండి

## ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆదేశించిన జిల్లా వైద్య శాఖ అధికారి

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** సివిల్ డిఫెన్స్ సిద్ధతపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లకు గురువారం జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రవేట్ ఆసుపత్రులలో అవసరమైన మందులు, వైద్య సామాగ్రిని స్టాక్ పెట్టాలని, అత్యవసర, ట్రామా కేర్ కోసం ప్రత్యేక వార్డు, స్పెషలిస్ట్ డాక్టర్స్, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. హాస్పిటల్స్ సిబ్బంది తో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, ఫైర్ ఎక్సటింగుషర్స్, మరియు వాటర్ గన్ల ఉపయోగంపై, సీపీఆర్ పై శిక్షణ ఇవ్వాలని, ఫైర్ సేఫ్టీ విషయంలో గ్యాస్ రీఫిల్ చేయాలని, ఫుల్ ఆక్సిజన్ సిలిండర్స్ ఉండాలని, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, మెట్లు ఉపయోగించడానికి స్పష్టమైన సైన్ బోర్డ్స్ ఉంచాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ప్రవేట్ ఆసుపత్రులకు సంబంధించిన డాక్టర్స్ కు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్, డాక్టర్ రవి,డాక్టర్ రమేష్, ఆర్ బీ ఎస్ కే రమణమ్మతోపాటు వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రణరంగంగా మారిన కడప కార్పొరేషన్ మున్సిపల్ యూనియన్ ముట్టడి

**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కడప నగర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కడప మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా సుంకర కిరణ్ వహించడం అనంతరం సిఐటియు నగర కార్యదర్శి సుబ్బయ్య నగర అధ్యక్షుడు చంద్ర రెడ్డి మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కంచుపాటి తిరుపాల్ మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షుడు సుంకర రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిపాటి శ్రీరామ్ ఇత్తడి ప్రకాష్‌లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 60వయస్సు వరకు పని చేయించుకొని రిటైర్డ్ అయిన అనంతనం చిల్లి గవ్వ కూడా ఇవ్వకుండా ఎటువంటి బెనిఫిట్స్ కూడా లేకుండా రిటైర్మెంట్ చేసి పంపించడం దారుణమన్నారు వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం బెనిఫిట్స్ 10 లక్షలు రూపాయలు, ఫించను కింద రూ. 10000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం 24500 ఇవ్వాలన్నారు. అడిషనల్ కార్మికులకు పీ.ఎఫ్ ఈ.ఎస్.ఐ తో కూడిన 21000వేతనం, డ్రైవర్‌గా పని చేస్తున్నటువంటి 9మందికి జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని తక్షణమే వారికి ఇవ్వాలని కోరారు. వర్కర్స్ నుంచి డ్రైవర్‌గా ప్రమోట్ అయిన వాళ్ళతో డ్రైవింగ్ చేయించుకుంటూ వాళ్ళని డ్రైవర్లుగా కూడా గుర్తించడం లేదని వాళ్ళని డ్రైవర్‌గా గుర్తించాలని కోరారు. మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు ఏపీజిఎల్ బాండ్స్ సరిగా అమలు చేయకుండా పూర్తిస్థాయిలో కట్టేనా అమౌంట్ చూపించకుండా అతి తక్కువగా చూపిస్తున్నారని అదేవిధంగా ప్రమోషన్లు ఇంక్రిమెంట్లు సరెండర్ లీవులు ఏ ఒక్కటి కూడా పర్మనెంట్ వాళ్లకు ఇవ్వడంలేదని గుర్తుచేశారు. ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రైవేట్ కాంట్రాక్టు ఇవ్వడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడతారన్నారు. క్లాప్ సమస్యలు కూడా అనేకం ఉన్నాయని అన్నారు. ఆప్కాస్ కార్మికులకు రిటైర్డ్ అయ్య వారికి రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా కడప నగరపాలక సంస్థ నుంచి 5లక్షల రూపాయలు బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ డిమాండ్స్ అన్ని పరిష్కరించాలని నిన్న నేడు శాంతియుతంగా నిరాహార దీక్ష ముట్టడి కార్యక్రమం చేస్తున్నామని భవిష్యత్తులో అవసరమైతే మే20 నుంచి దీర్ఘకాలిక సమ్మెకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ సమస్యలన్నిటి కూడా పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికులు కార్యాలయాన్ని ముట్టడించడానికి బార్గెట్లు పోలీస్ వారిని దొబ్బుకుంటూ గేటు దగ్గరికి



వెళ్లడం గేటు దగ్గర బయటయించారు. పోలీసులకు కార్మికుల కు తోపులాటలో ఇద్దరికీ కార్మికులకు గాయాలు తగిలాయన్నారు. అనంతరం దీక్ష శిబిరందగ్గరికి కమీషనర్ వచ్చి కార్మికులతో మాట్లాడుతూ సిఐటియు నాయకులు చేస్తున్నటువంటి పోరాటం డిమాండ్స్ న్యాయమేవని అన్నారు. మేయర్, నేను స్టాండింగ్ కమిటీలో ఆప్కాస్ కార్మికుల రిటైర్డ్ అయ్యే వారి కుటుంబంలో ఒకరికి అడిషనల్ వర్కర్స్‌గా ఉద్యోగం ఇవ్వాలని స్టాండింగ్ కమిటీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఒజనీరింగ్ సెక్షన్ కార్మికులకు జీవో నెంబర్ 7 ప్రకారం ఇవ్వడానికి మరోకసారి మేయర్‌తో మాట్లాడుతానన్నారు. అడిషనల్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ గురించి కూడా షాపింగ్ మాల్ లేబర్ ఆఫీస్ వాళ్లతో కూడా మాట్లాడి చేసే చేసే ప్రయత్నం చేస్తానన్నారు. 9 మంది డ్రైవర్లకు కూడా ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని రాసి పంపించానని అయినా మరోకసారి రాష్ట్ర ప్రభుత్వ కడప ఎమ్మెల్యే, మేయర్ తో అధికారులతో మాట్లాడతానన్నారు. మరి అనేక సమస్యల పైన రేపు మధ్యాహ్నం కార్మిక సిఐటియు నాయకులతో కూర్చొని చర్చిస్తామని అన్నారు. అనంతరం శిబిరం దగ్గరికి వచ్చి 24 గంటలు నిరాహార దీక్ష చేస్తున్న వారికి మజ్జిగిచ్చి దీక్షను నిర్మించడం జరిగింది ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అధ్యక్షుడు శ్రీధర్ బాబు, నాగరాజు, మస్తాన్, శీను, రాజు,హరి, పెంచలయ్య, నాగరాజు, ఆనంద్, ఆదాము, బాలాజీ, ఆసి బాబు, రమేష్, పెద్దోడన్న, నౌకాంతు, జై సింహా, హాజరత్ శివ,దస్తగిరిమ్మ, ధరణి, సాయమ్మ, పెంచలమ్మ, కార్మికులు మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది,

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిఎల్‌పిఓ



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మక్క పరిశీలించారు. ఐవి ఆర్ ఎస్ గ్రామపంచాయతీ అయిన ముద్దనూరు గ్రామపంచాయతీ లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద పారిశుధ్యం పనులు పరిశీలించి, పారిశుధ్య కార్మికులకు అవగాహనను కల్పించడం జరిగిందని ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# ఉపాధికూలీల సంఖ్య పెంచండి

## ప్రతి కూలీకి రూ 307 రావాలి
## ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సంఖ్యను పెంచాలని మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంపీడీవో సభా భవనంలో ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ శ్రామికుల సమీకరణ సరాసరి వేతనం పశువుల, మండలంలోని పశువుల నీటితోట్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, పంట కుంటల నిర్మాణం మొదలగు అంశముల పై క్షేత్ర సహాయకులతో సమీక్ష చేశారు. కూలీలను ఉదయం 6 గంటలకే ఉపాధి పనులకు తీసుకువెళ్లాలని, 10 గంటలకల్లా కూలీలు ఇచ్చిన పనిని ముగింపు చేసి ఇంటికి వచ్చేటట్లు చూడాలని సిబ్బందికి ఎంపీడీవో తెలిపారు. ప్రతి కూలికి 307 రూపాయలు డబ్బులు పడేటట్లు ఉపాధి పని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలా ఉపాధి ఏపీవో లక్ష్మి నారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి




**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద రాయితీ తో వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశామన్నారు. ఈ పనిముట్లు తీసుకున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి, కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నూతన పద్ధతులు మరియు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ను అందుబాటులో కి తీసుకురావడం జరిగిందన్నారు. వ్యవసాయం లో తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ ,తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించి తద్వారా అధిక ఆదాయం వచ్చేటట్లు తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ట్యాంకర్‌లతో తాగునీరు సరఫరా

## సమస్య పరిష్కారానికి చర్యలు
## సర్పంచ్ చొరవతో కాలనీ వాసులు హర్షం




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తాగునీటి కోసం మహిళలు ధర్నా చేసిన విషయంపై సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు స్పందించి ఆ ప్రాంతంలో గురువారం ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. వేసవి కాలం కావడంతో బోర్లలో నీరు అడుగంటి పోయి రాజీవ్ నగర్ కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో ఆ ప్రాంత మహిళలు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ ఆ ప్రాంతంలో తాత్కాలికంగా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే సమస్య పరిష్కారానికి బోర్ లలో మరికొన్ని పైపులను దింపి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. సర్పంచ్ చొరవ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ సిందూర్ అద్భుతం, అభినందనీయం, హర్షణీయం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మే 7వ తేదీ తెల్లవారు జామున భారత రక్షణ దళాలు ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించడం అద్భుతం, అభినందనీయం, హర్షణీయం. పాకిస్థాన్‌లోని నాలుగు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఐదు ఉగ్రవాద శిబిరాల మీద దాడి చేయడం సాహ సోపేతం. పాక్ పౌరుల మీద గానీ, పాకిస్థాన్ సైనిక స్థావరాల మీద గానీ దాడి చేయకుండా కేవలం ఉగ్రవాద శిబిరాల మీద మాత్రమే దాడి చేయడం మన రక్షణ దళాల సామర్థ్యానికి, ఖచ్చితత్వానికి నిదర్శనం. మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం. ఉగ్రవాదుల బారినుండి మన పౌరులను రక్షించుకోవడం మన బాధ్యత. ఈ కర్తవ్య నిర్వహణలో మన రక్షణ దళాలు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయం. మన రక్షణ దళాలు తీసుకునే ఏ చర్యకైనా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. ఈ సమయం లో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పార్టీలకు,మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరూ ఒక్క త్రాటి పై నిలబడడం గర్వకారణం. ఇప్పటికైనా పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకొని ఆ దేశ అభివృద్ధి పై, ఆ దేశ ప్రజల సుఖ శాంతుల పై దృష్టి సారిస్తే మంచిది.

# కలసపాడు బ్రహ్మంగారి గుడి దగ్గర అన్నదాన కార్యక్రమం

**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తెల్లపాడు క్రాస్ రోడ్ లో ఉన్న బ్రహ్మంగారి గుడి దగ్గర సాదు భాస్కర స్వామి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారు ఆరాధన సందర్భంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం దాతలు సహాయంతో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అనంతరం బ్రహ్మంగారిని కలసపాడు పురవీధుల గుండా కోలాటం భజనలు చే ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పులి ఈశ్వర్ రెడ్డి ముత్తుముల జయరామిరెడ్డి మెకానికల్ ప్రసాదు చెముడూరు వీరస్వామి సుర రామసుబ్బారెడ్డితదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న రామాపురం పుణ్యక్షేత్రం

### భక్తాదులకు కొంగుబంగారమైన దేవతామూర్తులు

### బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ఈ భువి లో ఎక్కడా లేని విధంగా హరిహర దేవతామూర్తులు శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన రామాపురం మహా పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల పదవ వ తేదీ నుంచి 14వ వ తేదీ వరకు అత్యంత వైభవంగా కన్నుల పండువుగా జరగనున్నాయి. విశిష్ట దేవతామూర్తులైన ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలను ప్రతి ఏటా వైశాఖ శుక్ల త్రయోదశి నుంచి వైశాఖ బహుళ విధియ వరకు ఆలయంలో నిర్వహిస్తూ ఉంటారు. దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం నాటి విగ్రహ మూర్తులు కావడంతో ఈ ఆలయానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు. లంకలో రావణ సంహారం తర్వాత శ్రీరాములు వారు అయోధ్యకు తిరుగు ప్రయాణంలో సీత సమేతంగా ఈ క్షేత్రానికి విచ్చేసి నిద్రించాడని, ఆ సమయంలో రాములవారికి మహావిష్ణువు స్వప్న సాక్షాత్కారమై మోక్షాన్ని ప్రసాదించాడని స్థల పురాణం చెబుతోంది. రాములవారి మనోభీష్టం మేరకు ఈ క్షేత్రంలో మహావిష్ణువు మోక్షావతారంలో వెలిశాడని, అలాగే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఈ సృష్టిలో ఎక్కడా లేని విధంగా ద్వికంధరుడుగా తన విశ్వరూపంతో వెలిశాడని ఈ క్షేత్ర చరిత్ర చెబుతోంది. బ్రహ్మోత్సవాలకు ఆలయం విశేషంగా ముస్తాబవుతోంది. ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ సేవాకర్తలు గత వారం రోజులుగా బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం కృషి చేస్తున్నారు. ఆలయ మాడవీధుల్లో ప్రతినిత్యం మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామికి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వివిధ వాహనాలలో ఊరేగింపు ఉత్సవం ఐదు రోజులపాటు అద్భుతంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవ పూజా సేవలను గుంటూరు పట్టణానికి చెందిన సలక్షణ ఘనాపాటి, వంశీకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు హెూమ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆలయ అర్చక స్వాములు జగదీష్ శర్మ, ఆధ్వర్యంలో నిత్య కళ్యాణం నిర్వహిస్తారు. ఆలయంలో పూజ సేవకులు చెన్నూరు మండలం రామన్నపల్లెకు చెందిన కలుమడి వెంకటేశ్వర శర్మ కాశీభట్ల శివరామ శర్మ శ్రీధర్ శర్మ నాగేంద్ర శర్మ, దీపక్ శర్మ, సుందర విగ్నేష్ శర్మ రాజు రణీష్, పూజా సేవలు పరివేక్షించనున్నారు. బ్రహ్మోత్సవాలలో



ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అన్నప్రసాద సేవా కార్యక్రమాన్ని, ఇటుకలపాటి జనార్ధన్ రావు కల్లూరు జనార్ధన్ రెడ్డి జంబాపురం చల్లా జయచంద్రారెడ్డి, గుండం వెంకటేశ్వర రెడ్డి, హరి, మహేష్, తదితరులు నిర్వహిస్తుండగా బ్రహ్మోత్సవాల పూల సేవా ఏర్పాట్లను పెళ్లమర్రి మండలం మమ్ము సిద్దిపల్లె కు చెందిన బీసీ ఓబుల్ రెడ్డి నిర్వహిస్తున్నారు గత పది సంవత్సరాలుగా వేలాది మంది భక్తాదులకు కొంగుబంగారంగా వెలిసిన దేవతా మూర్తుల బ్రహ్మోత్సవాలకు జిల్లా నుంచి కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా విశేష సంఖ్యలోభక్తులు హాజరవుతుంటారు. బ్రహ్మోత్సవాల చివరి రోజున గరుడోత్సవం, మయురోత్సవం అత్యంత కన్నుల పండువుగా నిర్వహిస్తారు. అలాగే వృషభరాజములకు బండలాగుడు పోటీలు, చెక్కభజనలు, తాళ భజనలు, కోలాట నృత్యాలు, డాన్స్ బేబీ డాన్స్ వారిచే ప్రత్యేక సంగీత కచేరి కార్యక్రమం, వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ నిర్వాహకులు సేవకులు అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో, ఎండ వేడిమిని తట్టుకోవడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు ఆలయ ప్రధాన సేవకులు సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ సేవకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన సేవకులు సాయినాథ్ శర్మ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తాదులందరూ విశేషంగా పాల్గొని దేవదేవుల అనుగ్రహం పొంది బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలన్నారు.

# మహానాడు ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురంలో నిర్వహించ తలపెట్టిన మహానాడు ఏర్పాట్లను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పరిశీలించారు. గురువారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి సభా ప్రాంగణ స్థలానికి వెళ్ళారు. దాదాపు 150 ఎకరాల్లో మహానాడు సభ కోసం స్థలం సిద్ధం చేస్తున్న విషయం తెలిసిందే. జేసీబీలతో కంపచెట్లు తొలగించి, డోజర్లతో గుంటలు మిట్టలు లేకుండా భూమి చదును చేస్తున్నారు. చిన్న చిన్న కంపలను తొలగించి సభా ప్రాంగణం సిద్ధం చేస్తున్నారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి నిత్యం పనులను పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేస్తున్నారు. ఆయన వెంట నియోజకవర్గం లోని టీడీపీ నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యం

**యువతకు ఉపాధి ...**

**టి సుంకేసుల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ప్రారంభం .**

**జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**




**ఎర్రగుంట్ల రూరల్ మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జమ్మల మడుగు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు జోరుందకున్నాయని , దీనివల్ల యువతకు ఇతరులకు ఉపాధితో పాటు అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలియజేశారు. గురువారం సాయంత్రం ఎర్రగుంట్ల మండల పరిధిలోని తిప్పలూరు గ్రామపంచాయతీ పరిధిలో టి సుంకేసుల గ్రామంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పార్క్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు అందులో భాగంగానే జమ్మలమడుగు నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. టి సుంకేసుల గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల వివిధ రకాల లఘు పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణ సదుపాయం కూడా అందిస్తుందన్నారు. అభివృద్ధి కోసం ఇక్కడి రైతులు సహకరిస్తూ భూములు కూడా ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గం భూపేష్ రెడ్డి, కూటమి మండల ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి , గ్రామ సర్పంచ్ అంబటి పార్వ తమ్మ మాజీ సర్పంచ్ అంబటి కృష్ణారెడ్డి , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ఏపీఐఐసీ అధికార బృందము పాల్గొన్నారు.

# వెబ్ సైట్‌లో తాత్కాలిక సీనియారిటీ జాబితా

కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) జోన్ 4 పరిధిలోని అనంతపురం, చిత్తూరు, కడప కర్నూలు (పూర్వపు) జిల్లాలలోని స్కూల్ అసిస్టెంట్ (గవర్నమెంట్) నుండి (గేడ్-1) ప్రధానోపాధ్యాయ పోస్టు లకు సంబంధించిన (గవర్నమెంట్) సవరించబడిన తుది తాత్కాలిక సీనియారిటీ జాబితా https://rjdsekadapa.blogspot.com ఉందని అభ్యంతరాలు ఉంటే సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో తగిన ఆధారాలతో ఈ నెల 10 తేదీ లోపల సమర్పించాలని తెలియజేశారు

# పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె పడకేసిన పారిశుద్ధ్యం

### జీతాలు ఇచ్చేంతవరకు పారిశుద్ధ్య పనులు చెయ్యం - ఐదు నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆవేదన

### గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన

**వేంపల్లె మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ స్కీం, ఎలక్ట్రిషన్ సిబ్బందికి జీతాలు ఇచ్చేంతవరకు పనులు చేసేదే లేదని సిబ్బంది భీష్మించుకూర్చున్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా మాకు జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఈవో లేకపోవడంతో జీతాలు ఇవ్వలేదన్నా సర్పంచ్ శ్రీనివాసులు హామీ మేరకు ఇంతవరకు పనులు చేశామని తెలిపారు. కొత్త ఈవో నియమించి పది రోజులు కావస్తున్నా జీతాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ పనులు చేయమని తమ ఆవేదనను వెల్లబుచ్చారు. రెక్కాడనిదే డొక్కాడని పరిస్థితి మాదని ప్రతినెల నిత్యవసర సరుకులు, డ్వాక్రా కంతులు, ఎల్ఐసి, కరెంటు బిల్లులు చెల్లించాలంటే ఇబ్బందిగా ఉంది అన్నారు. ప్రతిసారి ఏదో ఒక సాకు చెప్పుకుంటూ జీతాలు ఇవ్వకుండా మమ్మల్ని ఆవేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే ఏమి తిని



బతకాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల నిత్యావసర సరుకులు, హాస్పిటల్ ఖర్చులు పెరిగిపోతున్నాయని అలాంటిది ఐదు నెలలుగా ఇవ్వకుంటే మా భార్య పిల్లలను ఎలా పోషించుకోవాలి అని అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు, వాటర్ స్కీమ్స్ సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పందిళ్ళపల్లె గ్రామా సమీపంలో ఉన్న కోర్ లాజిస్టిక్ కంపెనీ దగ్గర గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల నిర్మల(40) అనే మహిళ మృతి చెందిందిన సంఘటన చోటు చేసుకుంది ఎస్సై విద్యాసాగర్ రావు తెలిపారు ఆయన ఇచ్చిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం 04.30 గంటలకు కడప వైపు నుండి వస్తున్న ఏపీ5 డి జె 555 అను నెంబర్ గల కారును ఎర్రగుంట్ల వైపు నుండి వస్తుండిన ఏపీ21 టి టి 8764 అను నెంబర్ గల తుఫాన్ వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టినయనారు ఈ సంఘటన లో కారులో ప్రయాణిస్తున్న ఎర్రగుంట్ల టౌన్ క్రాంతి నగర్ లో నివాసమున్న నంద్యాల నిర్మల అక్కడికక్కడే మృతి చెందిందన్నారు , అదే కారులో



ఉండిన చనిపోయిన మహిళ భర్తకు మరియు ఇద్దరు పిల్లలకు చిన్న చిన్న గాయాలు అయినట్లు, పోలీసులు తెలిపారు ఇదే ప్రమాదంలో తుఫాను డ్రైవర్ అయిన చెప్పలి నరసింహులు కు గాయాలు అయినట్లుగా సమాచారం. గాయపడిన వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు

# 90 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తాం

## టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి



**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు లోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి ఆలయం సంబంధించి సమస్యలను 90 రోజుల్లో పరిష్కరిస్తామని టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా అధికారులు, కూటమి నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలను, వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆలయ అర్చకులతో మాట్లాడినప్పుడు 20 రకాల సమస్యలు తమ దృష్టికి తెచ్చారని టిటిడి సభ్యులు తెలిపారు. వాటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రధానంగా ఆలయానికి సంబందించి విలువైన స్థలాలు ఉన్నా... అవి నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి ఆదాయ వనరులుగా మార్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ టిటిడి బోర్డు సభ్యుడు జమ్మలమడుగుకు వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం సంతోషంగా ఉందన్నారు. సమస్యలకు సంబంధించిన ఒక నివేదికను ఆయనకు అందజేయగా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** డీఎస్సీ అభ్యర్థులకు పరీక్ష సమయం 90 రోజులు గడువు ఇవ్వాలని జిల్లాకు ఒకే పేపర్ విధానం పెట్టాలని వయోపరిమితి 47 సంవత్సరాలు పెంచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. గురువారం బద్వే ల్ పట్టణంలోని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కె ఆదిల్ పట్టణ నాయకులు మనోజ్ కుమార్ నరసింహాలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడి యం చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు పోరాట ఫలితంగా డీఎస్సీ నోటిఫికేషన్ సాధించుకోవడం జరిగిందని అలాగే రాష్ట్రంలో నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసి ఏడు సం వత్సరాల తర్వాత ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయ డం హర్షం వ్యక్తం చేశారు ఏడు సంవత్సరాల తర్వాత ఏలో ఓడినటువంటి నోటిఫికేషన్‌లో నిరుద్యోగులు సన్నద్ధం అవ్వడానికి పరీక్షకు కనీసం 90 రోజు లను సమయం లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అలాగే వ యోపరిమితి 44 సంవత్సరాలు కేటాయించడంతో ఇప్పటికే డీఎస్సీ నోటి ఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఉంటూ వయోభారంతో ఇబ్బంది పడుతున్న టువంటి వారికి ఇది చాలా ఇబ్బంది కలిగినటువంటి విషయం అన్నారు ఒక రాష్ట్రంలో తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 47 సంవత్సరాలకు ప్రభుత్వ ఉద్యోగులకు సన్నద్ధ మవడానికి వయోపరిమితి పెంచిందని రాష్ట్ర ప్రభుత్వం గుణ 47 సంవత్సరాల వరకు అవకాశం కల్పించాలని కోరుచున్నాము అంతేకాకుండా నార్మలైజేషన్ రద్దుచేసి జిల్లాకు ఒకే పేపర్ నిర్వహించాలని అన్నారు అదేవిధంగా ఓపెన్ డిగ్రీలో పాస్ అయిన వారికి కూడా అవకాశం కల్పించాలని గ్రామీణ ప్రాంతాలలో మధ్యతరగతి ప్రజలు రెగ్యులర్ పరీక్షలు రాయాలంటే ఇబ్బంది పడే సందర్భంలో పనులు చేసుకుంటూ విద్యను సాగించకరంలో ఓపెన్ చదవడం జరిగిందని ఇప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ లో ఓపెన్ వారికి అర్హతలు లేదా అని చెప్పడం దారుణం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని మన రాష్ట్రంలో కూడా 47 సంవత్సరాల వరకు వయోపరిమితి పెంచాలని ఒకే పేపర్ జిల్లా అంతట నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులతో కలిసి ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ వెన్నులో వణుకుపుట్టించిన భారత్

## బిజెపి యస్సి మోర్చా మాజీ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన 26మంది బాధితులకు న్యాయం కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లోని కీలకమైన తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను మరియు శిక్షణా కేంద్రాలను భారత దళాలు ధ్వంసం చేసి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలించారని బిజెపి యస్సి మోర్చా మాజీ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు తెలిపారు.భారత జవానుల వీరాత్వాన్ని కొనియాడుతూ జమ్మలమడుగు యస్సి కాలనిలో జాతీయ జెండాలతో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భారత్‌లో సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేందుకు పాకిస్థాన్‌తోపాటు పీవోకేలో క్రమపద్ధతిలో నిర్మించిన, అధునాతన ఉగ్రవాద మౌలిక సదుపాయాల లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్'ను భారత్ చేపట్టిందని రిక్రూట్‌మెంట్, ఇండోక్ట్రినేషన్ కేంద్రాలు, ఆయుధ శిక్షణా సౌకర్యాలు, లాంచ్ ప్యాడ్‌లు, ఆపరేషనల్ స్థావరాలు వంటి వాటిని ధ్వంసం చేసి పాకిస్థాన్ వెన్నులో వణుకుపుట్టించిన భారత ఆర్మీ జవానుల ధైర్య సాహసాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజశేఖర్, రాజ, సుబ్బమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇచ్చేంతవరకు పారిశుద్ధ్య పనులు చెయ్యం

## ఐదు నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆవేదన

## గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ స్కీం, ఎలక్ట్రీషన్ సిబ్బందికి జీతాలు ఇచ్చేంతవరకు పనులు చేసేదే లేదని సిబ్బంది భీష్మించుకూర్చున్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా మాకు జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఈవో లేకపోవడంతో జీతాలు ఇవ్వలేదన్నా సర్పంచ్ శ్రీనివాసులు హామీ మేరకు ఇంతవరకు పనులు చేశామని తెలిపారు. కొత్త ఈవో నియమించి పది రోజులు కావస్తున్నా జీతాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ పనులు చేయమని తమ ఆవేదనను వెల్లబుచ్చారు. రెక్కాడనిదే డొక్కాడని పరిస్థితి మాదని ప్రతినెల నిత్యవసర సరుకులు, డ్వాక్రా కంతులు, ఎల్ఐసి, కరెంటు బిల్లులు చెల్లించాలంటే ఇబ్బందిగా ఉంది అన్నారు. ప్రతిసారి ఏదో ఒక సాకు చెప్పుకుంటూ జీతాలు ఇవ్వకుండా మమ్మల్ని ఆవేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే ఏమి తిని బతకాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల నిత్యావసర సరుకులు, హాస్పిటల్ ఖర్చులు పెరిగిపోతున్నాయని అలాంటిది ఐదు నెలలుగా ఇవ్వకుంటే మా భార్య పిల్లలను ఎలా పోషించుకోవాలి అని అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు, వాటర్ స్కీమ్స్ సిబ్బంది, ఎలక్ట్రీషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిడి శ్రీనివాసులను సస్పెండ్ చేయాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో జి జి జి నందు పనిచేస్తున్న అప్కస్ కార్మికులను ఒక రకంగా నచ్చిన వారికి మరో రకంగా వ్యవహరిస్తున్న డిడి శ్రీనివాస్ రావు ను సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు చంద్రారెడ్డి లు డిప్యూటీ కలెక్టర్ రంగాస్వామి వినతి పత్రం అందజేశారు చేశారు. ముఖ్యంగా డిడి శ్రీనివాసులు అడ్డు అదుపు లేకుండా అవినితి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇందుకు నిదర్శనం, ఇటీవల ఒక ఉద్యోగి అనాథ రైజేషన్‌గా విధులకు రాకపోయిన రెండు నెలల జీతం చేసిన చరిత్ర డిడి దే నని తెలిపారు. కరెక్ట్‌గా ఆప్కాస్ ఉద్యోగులు డ్యూటీకి వచ్చిన, అనేక కారణాలు మోపి ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు .ఇన్ని జరుగుతున్న జిల్లా వైద్యాధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కనుక ఇలాంటి అవినీతి డిడిశ్రీనివాస్ రావుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. లెటర్స్ ఇచ్చే కొద్ది ఆయనలో మార్పు లేదని తెలిపారు . ఈయన అరాచకానికి హద్దు లేకుండా పోతుందని తెలిపారు డిడి శ్రీనివాసరావు ,జిల్లా అధికారులన్న గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత మరియు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీవో మహబూబ్,బీ ,డిప్యూటీ ఎంపీడీవో మురళీ మోహన్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయము నందు పంచాయతీ సెక్రెటరీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో తడి చెత్త, పొడి చెత్త , వేరుచేసి ఎస్ డబ్ల్యూ పిసి వర్కర్లకు సహకరించాలని ఆమె అన్నారు. అలాగే ఐవిఆర్ఎస్ కింద పైలెట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామా పంచాయతీలను ఎన్నుకొ న్నారు. వాటిలో లింగారెడ్డి పల్లె తెల్లబాడు మహానంది పల్లె కలసపాడు ఈ రామాపురం గ్రామాలలో ఉదయం ఐదు గంటల నుండి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసి, డంపింగ్ యార్డ్ లో వేయాలని ఆమె అన్నారు. అలాగే డ్రింకింగ్ వాటర్ విషయంలో ఎక్కడైనా లీకేజీ ఉన్నయెడల 24 గంటల్లో పనులు చేపట్టి పూర్తిస్థాయిలో ప్రజలకు నీటిని అందించాలని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ మాట్లాడుతూ, గ్రామాలలో శానిటేషన్ విషయంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డెత్ వెరిఫికేషన్ ,హౌస్ ఓల్డ్ సర్వే, జియో కోఆర్డినేషన్ వర్క్ ఫ్రం హోం సర్వేలన్నింటినీ పకడ్బందీగా చేయాలన్నారు. అలాగే సిటిజన్ ఈకేవైఎస్, ఉపాధి పనిలో భాగంగా పశువులకు నీరు త్రాగను తొట్లు, సోపిట్స్ ఫీల్డ్ అసిస్టెంట్ కు సహకరించి పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. ,

# ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడం హర్షనీయం

## వైయస్సార్సీపీ రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పహాల్గాం ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం నిర్వహించిన సిందూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్లో తలదాచుకుంటున్న స్థావరాలను ధ్వంసం చేయడం హర్షనీయ మనివైయస్సార్సీపి రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్ అన్నారు. గురువారంఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ద్వారా దాదాపు 90 మంది ఉగ్ర వాదులను హతమార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పౌరులకు నష్టం కలగ కుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలనే లక్ష్యం గా చేసుకొని దాడి చేయడంలో భారత దేశ ఆర్మీ ఎంతో నైపుణ్యత ప్రదర్శిం చిందని అన్నారు. భారత్ దేశం అనవసరంగా ఏ దేశంపై కూడా దాడి చేయ దని ఒకవేళ ఎవరైనా భారతదేశంపై దాడికి ప్రయత్నం చేస్తేతగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. రాబోయే భావితరాలకు ఆదర్శప్రాయంగా భారత దేశం నిలుస్తోందని అన్నారు.

# భారత సైనికులు క్షేమంగా ఉండాలి

### కొండ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు
### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లో పహల్గామ్ దాడి జరిగిన సరిగ్గా 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. తెల్లవారు జామున 1:05గంటల ప్రాంతంలో భారత సైన్యం ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. పహల్గమ్ ఉగ్రదాడికి సమాధానంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ మన దేశ శక్తి సామర్థ్యాలను, మన సైన్యం పరాక్రమాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. భారత సైన్యం మెరుపు దాడులు నిర్వహించి ఉగ్రవాదుల అంతమే భారతలక్ష్యమని తెలియజేసిందని.ఈ ఆపరే షన్ సిందూర్‌లో భారత సైనికులు క్షేమంగా ఉండాలని. మరింత శక్తి సామర్థ్యాలు పొందాలని కడప జిల్లా.పెండ్లిమర్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. షేక్. మహ బూబ్ బాషా, ఆయన కుమార్తె అర్ఫా మహియా,నేతృతంలో నంది మండలంలో ప్రసిద్ధి చెందిన కొండ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ. కొండ గంగమ్మ తల్లి ఆశీస్సులు భారత సైనికులకు ఎల్లవేళలా ఉండాలని, మరింత శక్తి సామర్థ్యాలు,చేకూర్చాలని ప్రత్యేక పూజలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో శివ, నాగేంద్ర, రాజు,కే గంగాధర్, పాల్గొన్నారు.

# విఆర్‌ఎలకు రాష్ట్రప్రభుత్వంపే స్కేల్ పద్ధతి ద్వారా జీతాలు ఇవ్వాలి

### ఏపీ వీఆర్‌ఏ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి క్రిష్ణ డిమాండ్



రాగే గురవయ్య యాదవ్,అధ్యక్షులు
మేడేపల్లి రాజేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం తహాశీల్దార్ కార్యాలయం ఆవరణం లో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ) సమావేశము గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ వీఆర్‌ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ మాట్లాడుతూ 9 సం॥గా విఆర్‌ఎలకు వేతనాలు పెంచలేదని కేవలం రూ. 10,500 /- రూ.,, మాత్రమే జీతం వస్తుందని ఇది కుటుంబ పోషణకు ఏ మాత్రం సరిపోదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ధరలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం వీఆర్‌ఏలకు వెంటనే పే స్కేల్ అమలు పరిచి వీఆర్‌ఏ లను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంవత్సరాల తరబడి రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న వీఆర్‌ఓ. అటెండర్. డ్రైవర్. వాచ్ మెన్. చైన్ మెన్. ప్రమోషన్లు అర్హులైన వీఆర్‌ఏలకు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడమైనది. గౌరవ అధ్యక్షులుగా ఆనంగి వెంకటసుబ్బయ్య బద్వేల్ మండలం నూతనఅధ్యక్షుడిగా రాగే గురవయ్య, ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి రాజేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా చిట్టి నాగరాణి.ట్రెజరర్రా గా రాముమ్మనబోయిన వెంకటనారాయణ. సహాయ కార్యదర్శిగా. గూడూరు గుర్రప్ప కమిటీ సభ్యులుగా మద్దెల సుబ్బయ్య బత్తిన వెంకటరమణతంబకూరి ప్రియాంకజెర్రిపోతు లావణ్య, అక్కిదాసరి సంపత్ కుమార్‌లతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడమైనది. ఏపీ వీఆర్‌ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్, రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణలను కమిటిగా ఏర్పాటు చేశారన్నారు.

# ఎస్ఎస్ఆర్ఎన్‌సి లాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మొని



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ సాయి రాజేశ్వరి నర్సింగ్ కళాశాల నందు గురువారం నర్సింగ్ రెండవ బాచ్ విద్యార్థిని విద్యార్థులకు లాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మొని ప్రిన్సిపాల్ డా.రామానుజమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా కరెస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి మరియు ఎస్సారైటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో దీపము వెలిగించే వేడుక గణనీయమైన సాంస్కృతిక, ప్రతీకాత్మత ప్రాముఖ్యతను కలిగి వుందని, నర్సింగ్‌లో ఇది విద్యార్థులు వృత్తిలోకి అధికారికంగా ప్రవేశించడాన్ని సూచిస్తుందని, దీపం యొక్క జ్వాలా తరుచుగా జ్ఞానము మరియు స్వచ్ఛతకు చిహ్నంగా కనిపిస్తుందని దీపం వెలిగించడము ద్వారా చెడు పై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానం పై జ్ఞానం సాధించిన విజయాన్ని సూచిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 104 వాహనం ద్వారా ఆరోగ్య పరీక్షలు

### గర్భవతులకు పరీక్షలు - డాక్టర్ షేక్ రోషిణి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా 104 వాహనం ద్వారా గ్రామాలలోని ప్రజలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు. గురువారం దువ్వూరు మండలంలోని చిన్న సింగన పల్లె గ్రామంలో 104 వాహనం ద్వారా రోగులకు పరీక్షలు నిర్వహించి ముందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతూ వుండటంతో ప్ర జలలో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మండలంలోని ప్రతి గ్రామంలో రోజుకొక ఊరు చొప్పున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నెలలో మొత్తం 26 రోజులు గ్రామాలకు వెళుతూ సాధారణ రోగాల నుండి మధు మేహం ( షుగర్ వ్యాధి), బ్లడ్ ప్రెషర్, క్షయ, కుష్టు, మలేరియా, డెంగ్యూ, టైపాయిడ్, తదితర రోగాలకు అవగాహన కల్పించడమే కాకుండా ఆయా రోగాలకు మెరుగైన మందులను అందిస్తూ, అలాగే గర్భిణీ స్త్రీలకు ఎత్తు, బరువు కొలతలతో పాటు రక్త శాతాన్ని వివరించి తల్లికి మందులను అందిం చడమే కాక, బిడ్డ ఎదుగు దలకు కావలసిన పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పిస్తూ, బిడ్డ పుట్టినప్పటి నుంచి ఎటువంటి రోగాలు బిడ్డకు దరిచేరకుండా సరైన సమయంలో బిడ్డకు టీకాలను అందిస్తూ, ప్రభుత్వఆస్పత్రుల్లో చేసే సుఖ ప్రసవం గురించి తెలుపుతూ, ప్రభుత్వంద్వారా ప్రభుత్వ వైద్యశా లల్లో అందిస్తున్నరవాణా సౌకర్యం, అత్యవసర చికిత్స దీర్ఘ కాలిక రోగులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ముఖ్యంగా గుండె జబ్బులకు వారికి 104 వాహనంలో ఈసీజీ మరియు కొన్ని రకాల మందులు అందిస్తూ, మంచంలో నుండి లేచి నడవలేని దీర్ఘ కాలిక, మరియు యాక్సిడెంటల్ కేసులను పరిశీలించి వారికి ఇంటి దగ్గరే టెస్టులుచేసి సరైన మందులను అందిస్తున్నామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాన్సెప్ట్ విధానం ద్వారా దాదాపు 14 రకాలపరీక్షలు 65 రకాల మం దులను అందించడం జరుగుతుందని ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు డాక్టర్ రోషిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ కుమారి, సచివాలయ ఏఎన్ఎం తులసి కుమారి, 104 సిఈవో రామచంద్రారెడ్డి, ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం స్థాని క పొట్టిపాడు సర్కిల్ నందలి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జాతీయ పతాకాలతో, ఆపరేషన్ సింధూర్ ప్రకటనాపత్రాలతో జైహింద్, వందేమాతరం, భారత్ మాతాకి జై అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కేవలం పురుషులను మాత్రమే పొట్టన పెట్టుకున్న దుర్ఘటనలో అనేకమంది భారత స్త్రీలు తమ నుదుటన తిలకాన్ని కోల్పోయి వితంతువులుగా మిగిలిపోయిన దారుణానికి ప్రతీకారంగా మన భారతసైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో మన దేశ శక్తిసామర్థ్యాలు, మన సైన్యం యొక్క శౌర్యపరాక్రమాల్ని ప్రపంచానికి చాటిచెపుతూ ఉగ్రవాదానికి ఊతమిస్తూ గీత దాటిన పాకిస్థాన్ పొగరు అణచి వేస్తూ ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తూ, ఉగ్రవాదులను మట్టుబెడుతుండడం, మరణిం చిన భారతపౌరులకు అసలైన నివాళిగా మన భారత సైన్యానికి దేశం మొత్తం అండగా నిలబడుతుందని, ఇటువంటి సందర్భంలో దేశం కోసం-ధర్మం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జాతి సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, నందమూరి యువసేవా సమితి కార్యదర్శులు డా.మచ్చా నాగభూషణం(అఖండ), గంగుల కృష్ణచైతన్యారెడ్డి, ప్రైవేట్ విద్యుత్ కార్మికసంఘం జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి ఎక్కలూరు ఆంజనేయులు, గౌస్ మొహిద్దీన్, యన్.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ ఉగ్రదాడికి ధీటైన జవాబు చెప్పిన భారత్

### జనసేన పార్టీ నేత డా.. దాసరి రవిశంకర్



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** పాకిస్థాన్ ఉగ్రదాడికి భారత్ ధీటైన జవాబు చెప్పిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత దేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి పెహల్గాం లో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ చూశారని చెప్పారు.ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ భారత దేశం ఎదురు చూసిందని చెప్పారు,చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆపరేషన్ సింధూర్ ఆగకూగదని తమ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్య పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.దేశం పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా పరిగణిం చాలని కోరారు,పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి సరైన సమాధానం చెప్పిందని హర్షం వ్యక్తంచేశారు.

# అమరావతి విషయంలో బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని పరిగణనలోకి తీసుకోవాలి

### జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి



**చక్రాయంపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణం విషయంలో బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని చక్రాయపేట జడ్పిటిసి సభ్యుడు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బ్రహ్మం గారు విజయవాడలోని కృష్ణా నది పొంగి కనకదుర్గమ్మ ముక్కుపుడకను నీళ్లు తాకుతాయని చెప్పారని వివరించారు ఇప్పటికే బ్రహ్మంగారి కాలజ్ఞానం చెప్పిన మేరకు కొన్ని విషయాలు కళ్లకు కనపడుతున్నాయని తెలిపారు రాజధాని విషయంలో కూడా ఒకసారి పునరాలోచించాలని ఆయన సూచిం చారు వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన అమరావతిలో బ్రహ్మంగారు చెప్పినట్లు నీళ్లు పొంగి వస్తే రాజధాని ప్రాంతం మొత్తం మునిగిపోతుందనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు

# మాతృభాషను ఆదరించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ మాతృభాషను ఆదరించాలని ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువుల బాబు తెలిపారు. గురువారం స్థానిక రామేశ్వరం లోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూల్ లో జరుగుతున్న గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష మనసంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలుగు బాషను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సూచించారు. భావి భారత పౌరులు తెలుగు బాష ఔన్నత్యాన్ని దశదిశలా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు జిరాఫీ చెస్ కోచ్‌లు నాగార్జున, అరవింద్ జిరాఫీ చెస్, క్యారమ్స్, ఖోఖో నేర్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బూడిద ట్యాంకర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని రాని వనంలో నివాసం ఉంటున్న బండి రమణారెడ్డి(40) అనే వ్యక్తికి ఫ్లైయస్ బూడిద ట్యాంకర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలైన సంఘటన గురువారం పోట్లదుర్తి గ్రామం పెన్నా నది బ్రిడ్జి సమీపన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇతను ఎర్రగుంట్ల నుండి ప్రొద్దుటూరుకు స్కూటర్ పై వెళుతూ ఉండగా పెన్నానది బ్రిడ్జి వద్ద లారీని ఓవర్టేక్ చేయబోయి ఎదురుంగా వస్తున్న సందర్భంలో బూడిద ట్యాంకర్ ఢీకుంది. ఈ ప్రమాదం లో ఎగిరి పడడం వలన ముక్కులో నుంచి రక్తస్రావం జరగడంతో చుట్టుపక్కల వారు వెంటనే ప్రొద్దుటూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లడం జరిగింది. అక్కడ నుంచి కర్నూలుకు తరలించారు.

# కత్తితో బెదిరించి.. బంగారు చైన్ చోరీ

**తొండూరు, మేజర్‌న్యూస్ :** తొండూరు మండలం మదూరు-దొండ్లవాగు గ్రామాల మార్గ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి మహిళను కత్తితో బెదిరించి రెండు తులాలు బంగారు చైన్ అపహరించాడు. బాధిత మహిళా తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా పని చేస్తున్నారు. డ్యూటీ మీద మదురుకు వెళ్లే సమయంలో ఈ చోరీ జరిగినట్లు ఆమె తెలిపారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు

# ఆంగ్ల పదజాల ఆటలతో వేసవినోదం




**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని కొండయ్య పల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ జిల్లా కార్యదర్శి అమీరుద్దీన్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవినోదం కార్యక్రమంలో ఆంగ్ల పదజాలంతో ఆటలాడించడం క్విజ్ నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగిందని రిసోర్స్ పర్సన్ గా వచ్చిన ఉపాధ్యాయురాలు వీణ పల్లవి తెలియజేశారు . ఆంగ్ల భాషను నేర్చుకొనుటకు పిల్లలు ఇబ్బంది పడకుండా ఆటల ద్వారా పాటలు ద్వారా క్విజ్, పజిల్స్ మొదలయిన పద్ధతులతో ఉత్సాహ వాతావరణంలో ఆంగ్లాన్ని పిల్లలకు నేర్పించవచ్చని మేడం గారు అన్నారు. సెంటెన్సెస్ టేబుల్ ద్వారా 200 పదాలు చదవడం , వ్రాయడం నేర్పించడం జరిగిందని అన్నారు. చివరిగా క్విజ్ నిర్వహించి స్వయంగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని పిల్లలు చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారని చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్ సిబ్బంది రమణ, సుబ్బమ్మ తదితరులు పాల్గొని ఈనాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖాళీగా ఉన్న అద్దె గదుల బహిరంగ వేలం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి ఖాళీగా ఉన్న గదులకు మున్సిపల్ కమిషనర్ రాముడు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి సంబంధించి దాదాపు 90 గదులకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ముగ్గురు మాత్రమే గదులను దక్కించుకున్నారు. మిగతా గదులకు వేలం పాటకు ఎవరు రాకపోవడంతో మరొకసారి వేలం నిర్వహిస్తానని కమిషనర్ తెలిపారు. మున్సిపల్ గదులలో మాంసపు దుకాణాలు, హొటల్స్,పేలుడు దుకాణం, మద్యం, గోడౌన్ వంటివి ఏర్పాటు చేయకూడదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహనుమంత్ సమేత సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక బొడ్డు రాజన్న వీధిలో శ్రీ హనుమంత్ సమేత సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా అర్చకులు ఉదయం పాత,,కాల పూజ, విగ్రహ ప్రాణ ప్రతిష్ట, గోదర్శనం, పూర్ణాహుతి, తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు, స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాతాలను అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, ఆర్. వేణుగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఒకే రకం చీరలు ధరించి భక్తి పాటలు గావించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొత్తూరు రెడ్డయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేంపల్లి పంచాయతీ సిబ్బందికి జీతాలు చెల్లించాలి

### జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ సవితను కోరిన జయచంద్రారెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విజయవాడ లోని ఏపి సెక్రటరీయేట్ లో కడప జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ సవిత ను గురువారం వేంపల్లి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి కలిశారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. పులివెందుల నియోజకవర్గంలోనే మేజర్ పంచాయతీ అయిన వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని కార్మికులకు 6 నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 6 నెలలుగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జీతాలు రాకపోవడంతో గృహ అవసరాల ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు వంటి అవసరాలు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి సవిత కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్ , మున్సిపల్ కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు జయచంద్రారెడ్డి తెలిపారు. అలాగే సెక్రటరీయేట్ లో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. వేంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్ వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి తెలిపారు. ఆయన వెంట టీడీపీ యువ నాయకులు సింగారెడ్డి జయశంకర్ రెడ్డి (చిన్న) తదితరులు ఉన్నారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్ర నామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుని భర్తరఫ్ చేయాలని వినతి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ కుమార్




జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలంలోని చౌటిపల్లి లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుని ఆమెను భర్తరఫ్ చేయాలని జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.గురువారం నాడు జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి కి టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కొండాపురం లోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల లో పని చేస్తున్న ప్రిన్సిపాల్,ఆమె భర్త పై లైంగిక ఆరోపణలో కేసు నమోదు అయ్యిందని అన్నారు.అంతే కాకుండా పాఠశాలలో ప్రిన్సిపాల్,ఆమె భర్త పై అనేక ఆరోపణలు కూడా వస్తున్నాయని అన్నారు.బాలికల పాఠశాలలో పురుషులు ఎవ్వరు నివాసం ఉండకూడదని నిబంధన ఉన్నా ప్రిన్సిపాల్ ఆమె భర్త ను అక్కడే వుండనిస్తూ వస్తుందన్నారు.లైంగిక ఆరోపణలు కలిగిన వ్యక్తిని బాలికల పాఠశాలలో ఎలా వివాదనిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.వీరి పై జిల్లా డిసిఓ కి విన్నవించినా దాటవేసే ధోరణి చేస్తూ ఆరోపణలు,కేసులు కలిగిన వ్యక్తులకు వత్తాసు పలుకుతుందని అన్నారు.తక్షణమే కొండాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,ఆమె భర్త పై చర్యలు తీసుకొని అక్కడి నుండి భర్తరఫ్ చేయాలని కోరారు.భూపేష్ స్పందిస్తూ సంభందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య,పట్టణ నాయకులు మహేష్,నాగరాజు,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి బీటెక్ విద్యార్థి మృతి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం రాయల పురం గ్రామ సమీపంలో బ్రిడ్జి వద్ద ఉన్న కుంటలో ఈతకు వెళ్లి బీటెక్ చదువుతున్న విద్యార్థి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసు కోవడం జరిగింది.. వివరాల లోకి వెళితే పెద్ద రంగాపురం గ్రామానికి చెం దిన విద్యార్థిగా స్థానికులు గుర్తించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివ రాలు తెలియాల్సి ఉందని బంధుమిత్రులు తెలిపారు.

# విద్యతోనే యువతకు బంగారు భవిత సాధ్యం

### రాష్ట్ర విప్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నతమైన విద్యాభ్యాసం అభ్యసించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి తమ జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని రాష్ట్ర విప్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు పట్టణంలోని పిఆర్ హైస్కూల్ ఆవరణంలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సూచించారు. అనంతరం పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభంపై... గరుడ పతాకావిష్కరణ

### అంకురార్పణతో మొదలైన పూజలు - ప్రారంభమైనవెల్లాల బ్రహ్మోత్సవాలు





**రాజుపాళెం,మేజర్ న్యూస్:** అతి పురాతన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయంలో గురువారం అంకురార్పణ, ద్వజరోహణముతో బ్రహ్మోత్సవాలు ఎంతో వేడుకగా ప్రారంభించారు ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు విశ్వక్సేనడి ఆరాధన కలిశ పూజ చేశారు ఉదయం ఉత్సవాంగస్నపనము సాయంత్రం అంకురార్పణ రాత్రి ద్వజారోహణం మొదలైన బ్రహ్మోత్సవాలు పుట్టమన్నుతో నింపినతొమ్మిది పాళికలలో నవధాన్యాలు పోసి పూజలు చేశారుపాళిలికలో వేసిన నవధాన్యాలను నిత్యం నీరు పోసి అవి పచ్చగా మొలకెత్తేలా జాగ్రత్త తీసుకుంటారు అంకురార్పణ అనంతరం ఆలయ ఎదురుగా ఉన్న ధ్వజస్తంభానికి దర్భలు కట్టిప్రత్యేకపూజలుచేసి పసుపువస్త్రం పైగురుడుడి బొమ్మచిత్రీకరించి అపతాకాన్ని బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికంగా రాత్రి ధ్వజస్తంభం ఎగరవేశారు. ధ్వజస్తంభంపైఎగిరే గరుడ పతాకమే స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వానంగా సకల దేవతలు అష్ట దిక్పాలకులు భూత ప్రేత యక్ష రాక్షస గంధర్వ గణాలకు ఆహ్వానం పలికినట్లు అయింది ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ మాజీ దేవస్థానం చైర్మన్ సుంకుగారి రామసుబ్బారెడ్డి గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి నరసింహారెడ్డి సూర్యనారాయణ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అశోక మహారాజ రెడ్డిఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చాకచక్యంగా తాళం తీసి ఎత్తుకెళ్లడంలో ఆ మెకానిక్ ఘనపాటి. ఒకటి కాదు...రెండు కాదు ఏకంగా 10 లక్షల రూపాయల విలువైన 16 ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. అందులోనూ హీరో కంపెనీకి చెందిన వాహనాలను మాత్రమే తీసుకెళ్లాడు. జమ్మలమడుగు రైల్వే స్టేషన్ వద్ద ఒక సిసి కెమెరా ఏర్పాటు చేసి ఆ దొంగను పోలీసులు పట్టుకుని ఆట కట్టించారు. గురువారం జమ్మలమడుగు పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా ముందు దొంగతోపాటు వాహనాలను ప్రవేశపెట్టారు. రెండు పోలీస్ స్టేషన్ల వద్ద ద్విచక్ర వాహనాలు అపహరణకు గురి కావడంతో నిఘా ఉంచి నిందితుడు ముత్యాలపాటి దాదా వలి భాషను అరెస్టు చేశామని జమ్మలమడుగు డిఎస్పి



వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ లింగప్ప, ఎస్సైలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# పసుపు పండుగ

### మహానాడు మూడో రోజు చంద్రబాబు బహిరంగ సభ

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** టిడిపి పండుగ మహానాడు ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగబోతుందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడుకు విచ్చేసే అతిధులకు అన్ని సౌకర్యాలతో కూడిన వసతుల పై రాష్ట్ర గౌడ సంక్షేమ చైర్మన్ గురుమూర్తి తో కలిసి సమీక్ష చేశామని, గంట వ్యవధిలో మహానాడు ప్రాగణానికి విచ్చేసే విధంగా పులివెందుల, రాజంపేట, ఎర్రగుంట్ల, తాడిపత్రి తదితర ప్రాంతాల వరకు విడిది కోసం కళ్యాణ మండపాలు, కళాశాలలు పరిశీలించడం జరిగిందన్నారు. మహానాడులో రెండు రోజులు ప్రతినిధుల సమావేశం జరుగుతుందని, అల్పాహారం నుండి భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అన్ని విభాగాలకు కమిటీలు ఏర్పాటు చేసి, ఒక్కో కమిటీకి ఒక్కో పని కేటాయించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత ఇంతవరకు కడప జిల్లాలో మహానాడు నిర్వహించలేదని, మొట్టమొదటిసారిగా కడపలో జరుగుతుందని చెప్పారు. మూడు రోజుల పసుపు పండుగ ఆఖరి రోజు 29న చంద్రబాబు భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు లేకుండా కావలసినంత వాహన పార్కింగ్ ఉందన్నారు. రాష్ట్ర గౌడ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ మొదటిసారిగా కడపలో టిడిపి పండగ మహానాడు జరుగుతుందని, మహానాడుకు నిర్వహణకు పనులు చకచకా జరుగుతున్నాయని, ఆనాటికి అన్ని పనులు పూర్తి అవుతాయన్నారు.

# హెూమ్ కంపోస్టు ప్రక్రియ అమలు చెయ్యాలి

### కమిషనర్ పగడాల జగన్నాథ్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణ పరిధి నందు ప్రతి గృహిణి తమ ఇంటి నుండి వచ్చు చెత్తను తడి చెత్త ,పొడి చెత్తగా వేరు చేసి తడి చెత్త ను కంపోస్టింగ్ చెయ్యడం ద్వారా హెూమ్ కంపోస్టింగ్ ను తయారు చేయవలెనని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలియచేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మెప్మ ఆర్. పి లు మరియు శానిటరీ సెక్రటరీ లతో ఏర్పాటు చేసిన సమావేశం నందు ఆయన ప్రసంగించారు.ప్రతి గృహిణి ఇంటి నుండి వచ్చు చెత్త ను వేరు చేసి హెూమ్ కంపోస్టిండ్ ప్రక్రియ ద్వారా ఎరువును తయారు చేసి తమ ఇంటి పరిసర ప్రాంతముల యందు కూరగాయలు ,పూలమొక్కలు హెూం కంపోస్టింగ్ ఎరువు ద్వారా పెంపొందించుకోవచ్చు నని తద్వారా రసాయనిక ఎరువులు కాకుండా సహజ సిద్ధమైన హోమ్ కంపోస్టింగ్ ద్వారా తయారైన ఎరువుల ద్వారా పెరిగిన కూరగాయలు, పూలమొక్కలు బలవర్ధకంగా ఉంటాయని ఆయన తెలియ చేశారు. ఈ సమావేశం లో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు , సి.ఓ లు లావణ్య, ప్రజ్యోత్ మెప్మ ఆర్.పిలు , శానిటరీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు

## .ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ సెక్రెటరీ రేణుక



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలం లోని లింగారెడ్డి పల్లె గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రెటరీ రేణుక ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆమె ఉపాధి కూలీలందరి ఒక దగ్గరికి చేర్చి శానిటేషన్ మరియు తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుచేసి పొద్దున్నే ఇంటి ఇంటికి వచ్చే హరితరాయబారాలకు సహకరించాలన్నారు, అనంతరం ఆమె ప్రజల సంక్షేమ గురించి మాట్లాడుతూ, కొత్తగా రేషన్ కార్డులు కావలసినవారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంకు అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధి కూలీలు ప్రజలు పాల్గొన్నారు.

# భారతీయ స్వాతంత్ర్య సమరయోధి, ఉద్యమకారిణి దుర్గాబాయి దేశ్ ముఖ్

## నేడు దుర్గాబాయి దేశ్ ముఖ్ వర్ధంతి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దుర్గాబాయి దేశ్‌ముఖ్ (జూలై 15, 1909 – మే 9, 1981) భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త . చెన్నై, హైదరాబాదులలో ఉన్న ఆంధ్ర మహిళా సభలను ఆమె స్థాపించింది. ఆమె భారతదేశ రాజ్యాంగ సభ, భారతదేశ ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమెను భారతదేశంలో సామాజిక సర్వీస్ మదర్ గా పిలిచేవారు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్‌పర్సన్‌గా వ్యవహరించింది.

**జీవిత విశేషాలు**

దుర్గాబాయి దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న మధ్య తరగతి దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలో రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించింది. 8 ఏండ్ల వయసులో ఆమెకు తన మేనమామ సుబ్బారావుతో వివాహమయింది. తరువాత ఆమె ఆ వివాహాన్ని వ్యతిరేకింది. ఆమె నిర్ణయాన్ని తండ్రి, సోదరుడు అంగీకరించారు. బాల్యం నుండి ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన అందించింది. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్రం చదివిన తరువాత మద్రాసులో హైకోర్టు వద్ద సాధన ప్రారంభించింది.

**స్వాతంత్ర్య పోరాటం**

దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకుంది. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం ప్రారంభించింది. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించింది తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. మహాత్ముని సూచన మేరకు మారు ఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందించింది. 1923లో కాకినాడలోని కాంగ్రెస్ సభలకు వాలంటీరుగా పనిచేస్తూ నెహ్రూ వద్ద టిక్కెట్ లేని కారణము చేత ఆయనను అనుమతించక, తన కర్తవ్య నిర్వహణకు గాను ఆయన నుండి ప్రశంసలను పొందింది. ఆ పై మహాత్ముని ఆంధ్ర పర్యటనలలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించింది. ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని అరెస్టు కాబడింది. స్వాతంత్ర్య సమర కాలంలో ఉద్యమాల్లో పాల్గొని విరామ సమయాల్లో విద్యాభ్యాసం చేసి ఎం.ఎ, బిఎల్, బిఎ ఆనర్స్ చేసి న్యాయకోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచింది.

**సామాజిక సేవలు**



దుర్గాబాయి అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేసింది. ఈమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించబడింది. 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్ని ప్రారంభించింది. ఈమె 1941 లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి, సంపాదకత్వ బాధ్యతలను నెరవేర్చింది. 1958లో హైదరాబాదులో ఆంధ్ర మహిళా సభను స్థాపించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మహిళా వసతిగృహ ఏర్పాటుకై పాటుపడటమేగాక రాష్ట్రమంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యా కేంద్రాలు నెలకొల్పింది. చెన్నైలో 70మంది కార్యకర్తలతో ఉదయవనం అను పేరుతో సత్యాగ్రహ శిభిరం ఏర్పరిచింది. 1953లో ఆర్థికమంత్రి చింతామణి దేశ్ ముఖ్‌తో వివాహం జరిగింది. 1971లో సాక్షారతా భవన్ ని ప్రారంభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. భారత రాజ్యాంగ నిర్మాణ సభలో 1946 నుండి 1950 వరకు సభ్యురాలిగా పనిచేసిన పిమ్మట, 1952లో ప్లానింగ్ కమిషన్ సభ్యురాలిగా పనిచేసింది. ఆ సందర్భములో సి.డి.దేశ్‌ముఖ్తో కలిగిన పరిచయం పరిణయానికి దారి తీసింది. వీరి వివాహము 1953 జనవరి 22న జరిగింది. ఈవిడ 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేసింది. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పనిచేసింది.

**మరణం**

దుర్గాబాయి 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించింది. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు వారు 1998లో ఈవిడ పేరున డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డును నెలకొల్పారు. ఈ వార్షిక అవార్డు మహిళాభ్యున్నతికి పాటుపడే స్వచ్ఛంద సంస్థకై ఉద్దేశించబడింది. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ వారు 2006లో ఈవిడ పేరున దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్‌ను నెలకొల్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1987లో నెలకొల్పబడిన సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ 2006లో డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌గా నామాంతరం చెందింది.

# కార్మికుల సమస్యల పట్ల పట్టించుకోని కూటమి ప్రభుత్వం

### స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం.

### యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబు




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ– కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదని,ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనని విమర్శించారు.స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ –ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హస్యాస్పదమని, మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు ముడియం చిన్ని గంగనపల్లె నాగార్జున, షేక్ ఆదిల్, గంప సుబ్బరాయుడు, షేక్ మస్తాన్ బీ,మూర ప్రసాద్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు కలివేల విజయ్, అమిలిపోగు బాబు, దియ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుదూరపు బాటసారి! చల్లని మజ్జిగ త్రాగవోయి ఒకసారి!

### ఉచిత మజ్జిగచలివేంద్రం ఏర్పాటు ద్వారా ప్రతీయేటా ప్రజాసేవలో బండి రామకృష్ణారెడ్డి కుటుంబం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వీరపునాయు నిపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి రామకృష్ణారెడ్డి పులివెందుల లయోలా పాలిటెక్నిక్ కళా శాలలో అధ్యాపకుడిగా పనిచేసి, పదవివిరమణ పొం దారు. అనంతరం పులివెందుల పట్టణంలో ముద్దనూరు రోడ్డులో బికేఆర్ఎం డిగ్రీ కళాశాలను స్థాపించి విద్యా ర్థులకు ఉన్నత విద్యనందించారు. తరువాత పట్టణంలో పాలవిక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయన సతీ మణి బండినాగరత్నమ్మ కరోనాతో 2020 ఏప్రిల్ 9న అనారోగ్యంతో మరణించడం జరిగింది. నాగరత్నమ్మ సో దరుడు ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడు నల్లచెరువు పల్లెకు చెందిన రామిరెడ్డి జనార్దన్ రెడ్డి కూడా తన సోదరి మరణించిన కొద్దిరోజులకే కరోనాతో పోరాడి, తరలిరాని లోకాలకు తరలి వెళ్లడం జరిగింది. ఈ అన్నాచెల్లెళ్ల స్మారకార్థం ఏదైనా ఒక మంచి సేవాకార్యక్రమం చేపట్టాలని రామకృష్ణారెడ్డికి ఎప్పటినుండో తలంపు ఉండేది. 40 డిగ్రీలపైగా సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేసవికాలంలో మెయిన్ బజార్లో తన పాలదుకాణం మీదుగా ఎంతోమంది బాటసారులు, వృద్ధులు, వికలాంగులు, వ్యాధిగ్రస్తులు, మహిళలు ఈరోడ్డులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు, ప్రభుత్వకార్యాలయాలకు వెళుతూ, వేసవితాపానికి తట్టుకోలేక అపసోపాలు పడుతూ, కొంతమంది వృద్ధులు వడదెబ్బకు గురవడాన్ని చూసి చలించిపోయిన రామకృష్ణారెడ్డి తనఆత్మీయుల స్మారకార్థం ఏప్రిల్, మే నెలల్లో, ఒకనెలరోజులపాటు నిరంతరాయంగా ఉచిత మజ్జిగచలివేంద్రం ఏర్పాటు చేయాలని గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఏడాది తనసతీమణి వర్ధంతి రోజైన ఏప్రిల్ 9 నుండి మే 8 వరకు ఒక నెలరోజులపాటు నాణ్యమైన చల్లని మజ్జిగనందిస్తూ, స్వర్గలోకంలో ఉన్న అన్నాచెల్లెళ్ల ఆత్మశాంతించేలా 2021 ఏప్రిల్ 9 నుండి ఒకమహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు 12 నుండి 14 వరకు పెద్దక్యాన్ల నిండా దాదాపు 500 లీటర్ల చల్లని మజ్జిగను రోజుకు 1000 నుండి 1500 మంది బాటసా రులకు అందిస్తూ, రోజుకు పదివేలరూపాయల చొప్పున, నెలకు దాదాపు మూడు లక్షల రూపాయల వరకు ఖర్చుపెడుతూ, వారిదాహార్తిని తీర్చడం సామాన్యమైన విషయం కాదు. బాటసారులకు చల్లని మజ్జిగ అందించడమే గాక, పులివెందుల పట్టణంలోని చిన్నన్న రూముల రోడ్డులో ఉన్న భవిత మానసిక వికలాంగుల పాఠశాలకు కూడా ప్రతిరోజు 5 లీటర్ల చొప్పున మజ్జిగను సరఫరా చేస్తూ, దివ్యాంగుల దాహార్తిని తీర్చడం విశేషం. పట్టణంలో ఎక్కువమంది చల్లని మంచి నీటి చలివేంద్రాలు ఏర్పాటచేశారు. కానీ నెలరోజుల పాటు చల్లని మజ్జిగను నియోజకవర్గంలో ఎవరూ అందించలేదు. గతంలో ఒకస్వచ్ఛందసంస్థ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, దాతల సాయంతో ఆకార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది. బండిరామకృష్ణారెడ్డి ఎవరివద్ద కూడా ఎటువంటి విరాళాలు సేకరించకుండా, ఎవరి భాగస్వామ్యాన్ని స్వీకరించకుండా, తానేస్వయంగా ప్రతియేడాది మూడు లక్షలకు పైగా వ్యయాన్ని భరిస్తూ, ఈ మహత్కార్యాన్ని చేపట్టడం చిన్నవిషయమయితే కాదు. ఆయన కుమారులు బండి ప్రదీప్ రెడ్డి, బండి కృష్ణ కిషోర్ రెడ్డి, మనవడు బండి వంశీకృష్ణారెడ్డి తదితరులు కూడా ఈసేవాకార్యక్రమంలో ముఖ్య భూమిక పోషిస్తుండడం విశేషం.

**మజ్జిగదాతా! సుఖీభవ!**



తాను జీవించిఉన్నంతవరకు, తన సతీమణి స్మారకార్థం ప్రతియేటా, స్వంత ఖర్చులతో, తన కుటుంబసభ్యుల సహకారంతో నిరంతరా యంగా మజ్జిగ చలివేంద్రాన్ని కొనసా గిస్తానని,ఇక్కడ చల్లని మజ్జిగ త్రాగిన బాటసా రులంతా మజ్జిగదాతా! సుఖీభవ! అని దీవిస్తూ వెళుండడం తనకు ఈకష్టనష్టాలు, వ్యయ ప్రయాసలు మరిచిపోయేలా, మరింత సేవాత త్వరత పెంపొందించుకొనేలా శక్తినిస్తోంది. తాను ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్ర నిర్వ హణలో తనకు నెలరోజుల పాటు అన్ని విధాలా సహాయ,సహకారాలు అందిం చిన తన కుటుంబసభ్యులు, హితులు, సన్నిహితులు, మిత్రులు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

**–బండి రామకృష్ణారెడ్డి, ఉచిత మజ్జిగ చలివేంద్రం నిర్వాహకులు**